నవభూమి

జిల్లా అనుబంధం

11 జనవరి,2024 గురువారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in




### తక్షణమే పోలవరం సర్వేలో చేర్చి, ప్యాకేజీ ఇచ్చి,

# పునరావాసం కల్పించాలి

◆ వి.ఆర్.పురం బీసీ కాలనీ 180 కుటుంబాల ప్రజల ఆవేదన



**వరరామచంద్రాపురం నవభూమి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా వర రామచంద్రపురం మండలంలోని వడ్డిగూడెం గ్రామపంచాయతీ బీసీ కాలనీ ప్రజలు వరదలు, వర్షాల వల్ల గత 50 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్ కాపర్ డ్యాం, స్పిల్ వే ద్వారా గోదావరి, శబరి నదులలో వరద బ్యాక్ వాటర్ రూపం లో గ్రామాలకు చేరడంతో ఇల్లు ముంపునకు గురవుతున్నాయి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2006 వరకు సంవత్సరానికి ఒకసారి వచ్చి వరద నీరు వెళ్ళిపోయేది. పోలవరం ప్రాజెక్టు వలన బ్యాక్ వాటర్ వచ్చి ఎక్కువగా గ్రామాలు ఇల్లు ముంపునకు గురి అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వి.ఆర్.పురం బీసీ కాలనీ కుటుంబాల ప్రజలను ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఇక్కడ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మేము వడ్డిగూడెం గ్రామపంచాయతీకి చెందిన వారము కాదా? మా ఇంటి పన్నులు, రేషన్ కార్డులు, ఓటర్ కార్డులు, మా ఇల్లులు, మేమంతా వడ్డిగూడెం గ్రామపంచాయతీ లోని విఆర్ పురం బీసీ కాలనీ ఉన్నాయి కదా ? మరి వడ్డిగూడెం గ్రామపంచాయతీ లోని మిగిలిన గ్రామాలను మొత్తం సర్వే చేసి బిసి కాలనీలోని 180 కుటుంబాలను ఎందుకు వదిలేశారు. ప్రతి సంవత్సరం వరద ముంపుకు మా కాలనీలో 180 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటి వరకు రాజకీయ నాయకులు మా ఓట్లను వాడుకొని వాళ్ళ రాజకీయ ప్రయోజనం పొందుతూ ఎలక్షన్ల ముందు మీకు అది చేస్తాం, ఇది చేస్తాం అని మాయమాటలతో ఇప్పటివరకు మమ్మల్ని నిండా ముంచారు అని గోషిస్తున్నారు. అదేవిధంగా అధికారులు ఏ విధమైన న్యాయం చేయలేదని ఎన్నోసార్లు ఎమ్మార్వోలు చుట్టూ కలెక్టర్ల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తులు చేస్తున్న విఆర్ పురం బీసీ కాలనీ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ప్రజలు విసిగి పోయాం అన్నారు. ఇకనైనా మా బీసీ కాలనీలో 180 కుటుంబాలను ప్రయారిటీ గ్రామాలుగా తీసుకొని పోలవరం సర్వేలో చేర్చి, ప్యాకేజీ ఇచ్చి, పునరవాసం కల్పించాలని అధికారులను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని, మంత్రి లోకేష్ ను మా వి.ఆర్.పురం బీసీ కాలనీ 180 కుటుంబాలను ఆదుకోవాలని ఇక్కడ ప్రజలు దుఃఖ సంద్రంతో వేడుకుంటున్నారు.



### కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్

# చట్టాన్ని వ్యతిరేకించండి

◆ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అల్తాఫ్‌రజా



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(నవభూమి):** ముస్లింలలో ఉన్న రెండు సున్ని షియా తెగల ఆస్తులు మాత్రమే ఈ స్థాయిలో ఉంటే.ముస్లింలలో ఉన్న 70 కి పైగా ఉన్న తెగల మసీదుల ఆదాయ మార్గాల మదర్సాల భూములు దేశ విదేశాల నుండి వచ్చి జకాత్ ఫండింగ్ తో కొన్న భూములు సున్ని షియా రెండు తెగలకు సంబంధించిన ఆస్తుల వివరాలు 1962 గజిట్ రికార్డులో పొందుపరిస్తే రైల్వే ఆస్తుల తర్వాత రెండో స్థానం వక్ఫ్ ఆస్తులు భారీ స్థాయిలో ఉన్నాయంటేనే కొంతమందికి మింగుడు పడటం కష్టంగా ఉంది.ముస్లింలలో ఉన్న చాలా సంఘాలు చాలా జమాతులకు సంబంధించిన ఉన్నటువంటి తెగలు మసీదులు వారి ఆస్తులు వారి మదర్సాలు వారి ఆదాయ వ్యవహారాలు అన్ని వక్ఫ్ లో చేర్చినట్లైతే. ఎంతోమంది పేదవాళ్లకు మేలు జరిగేది..సునీషియా మసీదులు దర్గాలు కాకుండా 70 వర్గాలకు పైగా ఉన్న తెగల మసీదులు మదరసాలు అది కూడా అల్లాహ్ పేరు మీద దానం చేసినటువంటి ఆస్తులే. కదా ఎందుకు గజిట్లో చేర్చలేదు.కేంద్రం దగ్గర ఇన్ని వ్యవస్థలు ఉండి సరైన సమాచారం లేకపోవడం ఆశ్చర్యకరం. అజ్మీర్ దర్గా నుండి మరియు చాలా ప్రాచీన కలిగిన దర్గాల నుండి వక్ఫ్ బోర్డు తో సంబంధం లేకుండా సంవత్సరానికి ఎన్ని కోట్ల రూపాయలు హుండీ ఆదాయం కేంద్ర ఖజానాకి వెళు _ంది ఇది ఎవరికైనా తెలుసా..?షియా ముస్లింలలో అత్యంత ధనవంతులైన బహురాలను కోజాలను... మహమ్మదీయులను ఖాదియాని లను వీళ్ళందర్నీ వక్ఫ్ బోర్డులో భాగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన ఉంటే ముంబై బుర్హానుద్దీన్ బహు ర ఆస్తి విలువ సమాచారం కేంద్రం దగ్గర ఉన్నదా..?చనిపోగానే స్వర్గాన్ని కొనుక్కునే సాంప్రదాయం ఉన్న బహుర ఎన్ని లక్షల కోట్ల రూపాయలు ఇచ్చి స్వర్గాన్ని కొనుక్కుంటారో కేంద్రానికి తెలుసా.....?బహురా జాతిలో పేదరికంలో ఎవరైనా ఉంటే ఆ సంస్థ అతను పేదరిక నిర్మూలనకు వడ్డీ లేకుండా ఎన్ని లక్షల రూపాయలు దానం చేస్తుందో కనీస సమాచారమైన ఉందా?వక్ఫ్ అంటే అల్లాహ్ ఆస్తి 1962 గజిట్లో సున్ని షియా ఆస్తులు మాత్రమే ఎందుకు ఉన్నాయి? మన భారతదేశాన్ని పరిపాలించినటువంటి ముస్లిం రాజులు సున్ని షియా తెగలకు సంబంధించిన వాళ్ళు మాత్రమే పరిపాలించారు...దేశంలో ఉన్న ప్రతి మసీదు మదర్స వారికి సంబంధించిన భూములు కాంప్లెక్సు ఆదాయ మార్గాలు ఇవన్నీ అల్లాహ్ పేరు మీద ఇచ్చినవి కాదా...?కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటు లో చట్టాన్ని అమలు పరచండి 1962 గజిట్ లో ఉన్న ఆస్తులు కాకుండా దాని తర్వాత దానధర్మాలు కానుకలు విరాళాలు ఇవన్నీ కూడా మసీదులు మదర్సాలు తదితర కాంప్లెక్స్ నిర్మాణాలు అల్లా పేరు మీద చేసినటువంటి ముస్లింలలో ఉన్నటువంటి అన్ని తెగల కు సంబంధించిన ప్రార్థన స్థలాల ఆస్తులను గజిట్ రూపొందించి యావత్ ముస్లిం సమాజానికి మేలు జరిగే విధంగా చెయ్యాలి..పేదరిక నిర్మూలనకు ముస్లింల సంక్షేమానికి మేలు చేసే విధంగా చట్టం అమలు చేసినట్లయితే ముస్లిం మైనార్టీ లందరూ దూదేకులు నూర్ భాషాలు తో సహా భాగస్వాములుగా మారి యావత్ ముస్లిం సమాజానికి వారి సంక్షేమానికి ఎంతో దోహదపడుతుంది....జస్టిస్ సచార్ కమిటీ జస్టిస్ రంగనాథమేశ్వర కమిషన్ వందలాది పేజీల నివేదిక పార్లమెంట్లో సమర్పించి సంవత్సరాలు కావస్తున్న తరుణంలో సచార్ కమిటీ రంగనాథ్ మిశ్రా కమిషన్ ఆ నివేదికకు ఎంతో కొంత న్యాయం జరిగినట్లు అవుతుందని డిమాండ్ చేస్తూ.ఎవరో దానధర్మాలు చేసిన భూములు మాన్యాలపై ప్రభుత్వాలకు సంబంధమేమిటి దానిపై అది ఏ మతానికి సంబంధించిన దేవుడు ఆస్తి అయిన దేవుడి దీపారాధనలు అక్కడ వచ్చే భక్తుల సౌకర్యం కోసం అన్నదానాలు పూజల కోసం ఇచ్చే కానుకలపై అనవసరమైన జోక్యం చేసుకొని దైవ ఆగ్రహానికి గురికాక తప్పదు...ఇంత స్థాయిలో వక్స్ బోర్డ్ విషయంలో కుట్టడం జరుగుతుందని తెలిసినప్పటికీ ముస్లిం సమాజంలో చలనం లేకపోవడానికి ప్రధాన కారణం ఇది కేవలం రెండు తెగలకు సంబంధించిన ఆస్తులు కాబట్టే 70 మంది తెగలకు ఎటువంటి ఇబ్బంది వారి ఆస్తికి లేదు కాబట్టి .. మరి కొంతమంది సామాన్యులైతే ముస్లిం మైనార్టీ ఆస్తులతో మాకు ఏమి గతంలో మేలు జరిగిందా మేలు జరుగుతుందని ఆశ ఉందా..?ముస్లిం మైనార్టీ ఆస్తులతో ఎక్కువ లాభం పొందింది నూటికి నూరు శాతం ముస్లిమేతరులే నూటికి 1000 శాతం సహకరించింది ముస్లిం మైనార్టీ అధికారులే ఇది ముమ్మాటికి నిజం వాస్తవమైనటువంటి నిజం ఇందులో ఎక్కడ అక్షరం మార్పులేని నిజం.

## ఐడియా సేవాసంస్థ బహుమతుల ప్రధానం



**తిరువూరు, సెప్టెంబర్ 11(నవభూమి):** ఐడియా సేవా సంస్థ తిరువూరు మరియు ఈ విద్యాలోకా ట్రస్ట్ సంయుక్త సారథ్యంలో గత మూడు సంవత్సరాల నుండి కుప్పెనకుంట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ విద్య అందిస్తున్నారు. ఈ సంవత్సరం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు నెలలో పాఠశాల విద్యార్థినిలకు క్విజ్ , ముగ్గుల పోటీ నిర్వహించి, గెలుపొందిన పదిమంది విద్యార్థులకు బుధవారం ,సెప్టెంబర్ 11 న, జామెంట్రీ బాక్సులు వాటర్ బాటిల్స్ బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐడియా సేవా సంస్థ డైరెక్టర్ శౌరి, ఈ విద్యాలోకా కోఆర్డినేటర్ రవి, డిజిటల్ క్లాస్ టీచర్ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి శంకర్ , జి. బిచ్చు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక సన్నిధిలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ





**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం పంచాయతీ పరిధి కామరాజుపేటలో వరసిద్ధి వినాయక మహెూత్సవం సందర్భంగా గురువారం వినాయక స్వామివారి సన్నిధిలో జనిపల్లి సురేంద్ర ఝాన్సీ దంపతులతో పూజ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పూజ నిర్వహించి పెన్నులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పండితులు బొక్క రాంబాబు, ప్రధానోపాధ్యాయులు ఓలేటి రాంబాబు, కమిటీ సభ్యులు తాళ్ల నాగప్రసాద్, పేయ్యల నాగేంద్ర, తాళ్ల నాగరాజు, పేయ్యిల వినోద్, తదితరులు పాల్గొన్నారు

### వరద బాధితులకు అన్నీ తానై

# అండగా నిలుస్తోన్న వసంత

◆ సహాయక చర్యలను వేగవంతం చేసిన వైనం



















**మైలవరం, సెప్టెంబర్ 11(నవభూమి):** వరద బాధితులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నీ తానై అండగా నిలుస్తున్నారు. గత 12 రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. జాతీయ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో కృతకృత్యులయ్యారు. వరద బాధిత సహాయక చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వివిధ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. వరద బాధితుల సహాయార్థం బ్రిక్స్ అసోసియేషన్ నుంచి రూ.5లక్షల విరాళం, ఎన్.ఆర్.ఐల రూ.1.40 లక్షల విరాళం స్వీకరించారు. ఈ సొమ్ముతో వరద బాధితులను ఆదుకోనున్నట్లు వెల్లడించారు. దాతలు మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం గాజులపేటలో వెయ్యి మంది వరద బాధిత కుటుంబాలకు ఎన్.ఆర్.ఐల సహకారంతో నిత్యావసర వస్తువులను భారీగా అందజేశారు. ఇబ్రహీంపట్నంలో జాకీర్ హుస్సేన్ కళాశాల, ప్రసాదు నగర్లలో పర్యటించి, అక్కడి ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నారు. నష్టం అంచనాలు సిద్ధమైన తర్వాత ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని బాధిత ప్రజలకు భరోసా ఇచ్చారు. వరద బాధితులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెచ్చిన దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు ఇబ్రహీంపట్నం మండలంలోని వరద ప్రభావిత ఈలప్రోలు, జూపూడి గ్రామాల్లో కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సౌజన్యంతో పశుపోషకులకు దాణా, పశుగ్రాసం పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామంలో ప్రేమధార రైతుల సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. మైలవరం నియోజకవర్గంలో వరదల కారణంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు, చెరువుల గండ్లు పూడ్చివేత తదితర పనులను వేగవంతం చేశారు. ఈ పనులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అధికారులకు, పార్టీ శ్రేణులకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు.

### ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు

# రాజ్యాంగ విరుద్ధం

◆ దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమలాపురంలో నిరసన,కలెక్టర్ మహేష్ కుమార్‌కు వినతిపత్రం

**అమలాపురం (నవభూమి)** ఎస్సీ ఎస్టీ కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తక్షణం తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మరియు భీమ్ సేన పార్టీ పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ చిరాగ్ పాస్వాన్ ఇచ్చిన జాతీయ స్థాయి పిలుపులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్యవేదిక మరియు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో బుధవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని అందులో భాగంగానే కాలం చెల్లిన వర్గీకరణ అంశం తెరమీదకి తీసుకువచ్చి దళితులను రాజ్యాంగానికి విరుద్ధంగా విడదీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాదని ప్రధాని మోడీ ప్రభుత్వం ఇచ్చిన తీర్పు లా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు రాజ్యాంగానికి విరుద్ధమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణ వెనక్కి తీసుకొని దళితులకు అమలు చేస్తున్న రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి లోక్ బీఎస్పీ నియోజకవర్గ ఉండ్రు బాబ్జీ ,బి ఎస్ పి ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు ములపర్తి సత్యనారాయణ దేవరపల్లి శాంతి కుమార్ అయితా బత్తుల ఉమామహేశ్వరరావు నందిక శ్రీనివాసరావు, ముత్తబత్తుల శ్రీనివాసరావు కోలా త్రిమూర్తులు, నాతి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు







## విద్యుత్ సౌకర్యం కల్పించాలని మెమోరాండం అందజేత



**చింతూరు డివిజన్‌కునవరం నవ భూమి న్యూస్ :-** గోదావరి వరదల వల్ల తమ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని మండల ప్రజాప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేసారు.అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కే. నాగబాబు ఎం.పీ.డీ.ఓ. లక్ష్మి రెడ్డి కి మెమోరాండం అందజేశారు. గోదావరి 45 అడుగులు వస్తే తమకు విద్యుత్ సౌకర్యం ఉండటం లేదని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే అవస్థలు పడుతున్నామని అన్నారు. పెద్దర్కూర్ పంచాయితీ నుండి రేగులపాడు పంచాయితీ వరకు, అలాగే గొమ్ముఅయ్యవారి గూడెం వరకు సుమారు 20 గ్రామాలకు కరెంట్ లేక చిన్న పిల్లలతో ఇబ్బంది పడుతున్నామని అన్నారు. గతంలో ఎన్నో సార్లు వినతీ పత్రాలు కలెక్టర్ కి మరియు ఐ.టీ.డి.ఏ ప్రాజెక్ట్ అధికారులకు అందించామని చేస్తామని హామిలు ఇచ్చి ఇప్పటికి సమస్య పరిస్కారం కాలేదని అన్నారు.కేవలం గిరిజన ప్రజలు నివసించే గ్రామాలపై చిన్న చూపు ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎత్తయినా ప్రదేశాల నుండి స్తంబాలు వేసి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.తహసీల్దార్ కే. నాగబాబు మాట్లాడుతూ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ లు అమ్మాజి, జయసుధ, సర్పంచులు నాగమణి, వెంకమ్మ, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, బాబు బొర్రయ్య, పాయం సత్యనారాయణ,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అక్కల గాంధీ





**కొత్తగూడెం, సెప్టెంబర్ 11(నవభూమి):** వినాయక నిమర్జన, నవరాత్రుల సందర్భంగా కీర్తిరాయనిగూడెం,కొత్తగూడెం గ్రామలలో అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న జనసేనపార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి,మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ ,మైలవరం మండలం జనసేనపార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య మరియు జనసేనపార్టీ నాయకులు తోట మాధవరావు,కర్నే రాంబాబు, కుప్పాల శ్రావణ్, జివి.రవితేజ,మల్లారపు దుర్గాప్రసాద్,రజిని మరియు కొత్తగూడెం,కీర్తిరాయనిగూడెం గ్రామాల జనసైనికులు పాల్గొన్నారు.

### రూ. 9వేల రూపాయలు పెన్షన్..

# డిఏ మంజూరు చేయండి

- రేపు నెల్లూరు ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహిస్తున్నాం
- ఈ ధర్నాలో రిటైర్డ్ కార్మికులందరూ పాల్గొని.. ధర్నాను జయప్రదం చేయండి
- ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎంఆర్ రెడ్డి

**నెల్లూరు,సెప్టెంబర్ 11,(నవభూమి)::** ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ అయిన కార్మికులందరికీ పెన్షన్ 9000 రూపాయలు మంజూరు చేయాలని, అలాగే డి ఏ ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎంఆర్ రెడ్డి డిమాండ్ చేశారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 నుండి రిటైర్డ్ అయినా కార్మికులకు ఎన్ క్యాష్ మెంట్, సెటిల్మెంట్స్ వెంటనే చెల్లించాలని, మరణించిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని,వాలంటరీ, మెడికల్ రిటైర్మెంట్ అయినప్పటికీ 5 ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని,తక్కువ సర్వీస్ ఉన్నవారికి మొనాటరి బెనిఫిట్స్ చెల్లించాలని,పెన్షన్ దారుడు మరణించినట్లయితే అతని భార్యకు 60 శాతం పెన్షన్ మంజూరు చేయాలని,హైయ్యర్ పెన్షన్ కు ఆప్షన్ ఇచ్చిన కార్మికులకు డిమాండ్ నోటీసు వెంటనే పంపాలి అని,పెన్షన్ అమలు చేయాలి అని,సెప్టెంబర్ 2009వ సంవత్సరంలో తొలగించిన ఆర్ వో సి, పెన్షన్ 1/3 అమ్మడాని పునర్దించాలని, సూపర్ లగ్జరీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ డిమాండ్లు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లోని ఆర్ఎం కార్యాలయం దగ్గర సెప్టెంబర్ 13వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ ధర్నాలు రిటైర్డ్ కార్మికులందరూ పాల్గొని,జయప్రదం చేయాలని






కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు జి శంకరయ్య,అధ్యక్షులు,జి చంద్రమౌళి,కోశాధికారి బి మురళి,సహాయక కార్యదర్శిలు టి రామసుబ్బయ్య,వి శినయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

- మందకృష్ణ మాదిగ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కౌతాళం, సెప్టెంబర్11(నవభూమి న్యూస్):** ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు గౌరవ అధ్యక్షులు ఆనంద్ రాజు ఆధ్వర్యంలో కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీని ఎన్నుకోవడానికి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఎమ్మార్పీఎస్ నాయకులు అందరు కూడా పాల్గొని కౌతాళం మండల నూతన కమిటీ మండల అధ్యక్షులుగా గుడి కంబాలి ఆనంద్మండల అధికార ప్రతినిధులుగా తోవి ఈరన్న మరియు బదినేహాల్ చిన్న, హాల్వి సురేష్,మండల ఉపాధ్యక్షులుగా విజయ్ మరియు ఎరిగిరి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారిగా రేవన్న,ప్రచార కార్యదర్శిగా టి గాబ్రెల్ మరియు శాంత్ రాజు,గౌరవ సలహాదారులు ఎస్ ఆనంద్, సహాయ కార్యదర్శి ఉప్పర హాల్ శేఖర్ మరియు కౌతాళం టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా జగదీష్ చంద్ర ప్రసాద్ ను వీరిని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు గౌరవ అధ్యక్షులు ఆనంద్ రాజు ఆధ్వర్యంలో మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భక్త శిరోమణి, రాజబాబు,పాల్ దినకర్ శంకరప్ప,సురేంద్ర మరియు వివిధ గ్రామాలకు సంబంధించిన ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ నూతన కమిటీని ఉద్దేశించి ఆనంద్ రాజు మాట్లాడుతూ ముందుగా ఈ నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని ఏ బి సి డి వర్గీకరణ మనం సాధించుకున్న సందర్భంగా కమిటీని ముందుకు తీసుకువెళ్లాలని రాబోయే తరానికి మేమున్నామంటూ ఈ యొక్క కమిటీ ముందుకు సాగాలని అన్నారు.మరియు ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ యొక్క సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ముందుకు నడవాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆనంద్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజబాబు మరియు సర్పంచ్ పాల్ దినాకర్,శంకరప్ప,ఉరుకుంద మోషే మరియు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ





**అమలాపురం (నవభూమి)** అమలాపురం నుండి విజయవాడలో వరద బాధితులకు మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజిని ఆధ్వర్యంలో దాతలు మరియు ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన విరాళాలతో విజయవాడలోని వరద బాధితులకు నిత్యావసర వస్తువులు మరియు దుప్పట్లు , చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజిని మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా మరియు దాతల విరాళాలతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేసామని, అదేవిధంగా ఇప్పుడు కూడా వరదల వల్ల సర్వం కోల్పోయిన వరద బాధితులకు తమ వంతు సహాయం చేస్తున్నామన్నారుఈ సందర్భంగా మానవతా హృదయంతో ముందుకు వచ్చి విరాళాలు అందించిన కతర్ దేశంలో ఉన్న సంఘ సభ్యుల బంధువులకు మరియు ఫౌండేషన్ సభ్యులకు , దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బీర ప్రమీల, తాళ్ల లక్ష్మీ నరసమ్మ, తాళ్ల సుబ్బలక్ష్మి, జంగా తనూజ, ఈతకోట గౌరీ, రవి , విజయవాడ స్థానిక యువకులు పాల్గొన్నారు

## పాము కాటుతో రైతుకు అస్వస్థత

**కోసిగి. సెప్టెంబర్11 (నవభూమి )** మండల కేంద్రమైన కోసిగిలోని శ్రీరామ్ కాలనీకి చెందిన వీరారెడ్డి అనే రైతుకి బుధవారం నాడు నాగుపాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వీరారెడ్డి తన పొలంలోఉన్న గట్టు వెంట వెళుతుండగా గట్టు పైన ఉన్న గడ్డిలో నుండి నాగుపాము ఎడమ కాలికి కాటు వేసినట్లు తెలిపారు.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు,,బంధువులు చికిత్సా నిమిత్తం కోసిగి ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కై ఆదోని ఆసుపత్రికి తరలించారు.



## మా ప్రజల నష్టాన్ని గుర్తించండి...
# వారిని ఆదుకోండి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- వేలాది ఎకరాల పంట నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము
- వరద ముంపు గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన
- నందివాడ మండలంలో కోట్లాది రూపాయల అస్థి

**నందివాడ సెప్టెంబర్ 11:** నందివాడ మండలంలోని వరద ముంపు గ్రామాల్లో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు బుధవారం సాయంత్రం పర్యటించారు. జొన్నపాడు నుండి ప్రత్యేక బస్సులో పూర్తిస్థాయిలో ముంపునకు గురైన పుట్టగుంట వంతెన వద్దకు వెళ్లిన కేంద్ర బృంద సభ్యులు అక్కడి పరిస్థితిని గమనించి.... కలెక్టర్ బాలాజీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నేతలతో కలిసి బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని ముంపు గ్రామాల్లోనీ వరద నష్టాన్ని పరిశీలించారు. కేంద్ర బృంద సభ్యులకు గత వారం రోజులుగా వస్తున్న వరదతో మండలంలోనీ పలు గ్రామాల ప్రజల నష్టాన్ని, సర్వం కోల్పోయి ప్రజలు పడుతున్న కష్టాన్ని ఎమ్మెల్యే రాము వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వరద ప్రభావంతో గుడివాడ నియోజకవర్గంలో ప్రజలు మరియు రైతులు పడుతున్న కష్టాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించినట్లు తెలియచేశారు. మనసున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కేంద్ర బృంద సభ్యులు అనిల్ సుబ్రమణియం సంయుక్త కార్యదర్శి, ఐఎస్-ఐ అండ్ సీఎస్ కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ,రాకేష్ కుమార్ చీఫ్ ఇంజనీర్ కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ మంత్రిత్వ శాఖ ,డాక్టర్. ఎస్ వి ఎస్ పి శర్మ, సైంటిస్ట్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, మరియు మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, పోలీసులు పాల్గొన్నారు.





















## ఇప్పగుంట కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించాలి : కనపర్తి మనోజ్ కుమార్



**కొండపి, ప్రకాశం జిల్లా, నవభూమి :** కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం, ఇప్పగుంట గ్రామంలో గల యస్ సి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించాలని జనసేన కొండపి నియోజకవర్గం సమన్వయ కర్త కనపర్తి మనోజ్ కుమార్ విద్యుత్తు అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పగుంట %ాజ% కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫరం ఒక్కటే ఉండటం వలన విద్యుత్ సరఫరా సరిపోవడం లేదు. ఇంట్లో కరెంటు ఉన్నప్పటికీ ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్లు పనిచేయడం లేదని ఆ ప్రాంత ప్రజలు మనోజ్ కుమార్ కి తెలిపారు. వెంటనే స్పందించి ఈరోజు ఇప్పగుంట గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ గ్రామస్తులు తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోయాయి తప్ప ప్రయోజనం లేదని తెలిపారన్నారు. జనసేన కనపర్తి మనోజ్ కుమార్ , వెంటనే పొన్నలూరు విద్యుత్ అధికారి రమేష్ బాబు దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్ళారు. 15 రోజుల్లో మరో ట్రాన్సారం కూడా ఏర్పాటుచేసి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాము అని రమేష్ బాబు చెప్పారని ఆయన తెలియజేశారు. అధికారులు తమ విధులను బాధ్యతగా సక్రమంగా నిర్వహించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉమ్మడి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడికి, పవన్ కళ్యాణ్ కి మంచి పేరు తీసుకుని రావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎన్‌సిసి సర్టిఫికేట్లు

**కావలి, సెప్టెంబర్ 11, నవభూమి :** పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాత ఊరుకు చెందిన రెండవ సంవత్సరపు ఎన్ సి సి క్యాడేట్స్ 54 మంది 2024 జనవరిలో ఏ సర్టిఫికేట్ పరీక్షకు హాజరైనారు. వీరిలో 42 మంది 'ఏ' గ్రేడ్ మరియు 12 మంది 'బి' గ్రేడులో ఉత్తీర్ణత సాధించారు. వీరందరికీ ప్రధానోపాధ్యాయులు వి సుబ్బారావు, ఎన్ సి సి అధికారి షేక్ మస్తాన్ వలి, హవల్దార్ దేవేంద్ర కుమార్ శర్మ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ ఎన్ సి సి సర్టిఫికేట్లు ట్రిబుల్ ఐటీ, పాలిటెక్నిక్, డీఎడ్, బీఈడీ, మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో జాయిన్ కావడానికి మరియు ఆర్మీ, నావెల్ , ఎయిర్ ఫోర్స్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ , ఫైర్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ లలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలియజేశారు.





## ఆర్ %ఎ%ఆర్ ప్యాకేజి , పునరావాసం కల్పించాలి



**చింతూరు డివిజన్ వి ఆర్ పురం నవభూమి న్యూస్** వి ఆర్ పురం మండలం శ్రీరామగిరి గ్రామపంచాయితీలోని పోలవరం ప్రాజెక్టు మొదటికాంటూర్ లో ముంపుకు గురయ్యే శ్రీరామగిరి,చొక్కనపల్లి,కొత్తూరు, కల్తునూరు గ్రామాల ప్రజలకు ఇవ్వాల్సిన ఆర్%ఎ%అర్ ప్యాకేజీ,భూమికి భూమి,భూ నష్టపరిహారం,18 సం,,నిండిన యువతీ,యువకులకు ఆర్%ఎ%అర్ ప్యాకేజీ తక్షణమే ఇచ్చి,పునరావాసం కల్పించి ఈ వరదల నుంచి ఉపశమనం కల్పించాలని గోదావరిలో దిగి నిరసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ పులి.సంతోష్ కుమార్, నాళ్లరపు.అశోక్, గుండిపూడి.లక్ష్మణ్ రావు, కమ్మచ్చిచ్చు.సత్యనారాయణ, నాల్లారపు.లక్ష్మణ్ రావు, తుమ్మలపల్లి.రాము, నెర్రిబోయిన.రాజు, నాళ్ళరపు. సత్తిబాబు, గణేష్, దారోగి.బాబూరావు, సాయిబాబు, వాదం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొండలరావు పాలెం లో 13 అడుగుల భారీ వినాయకుని నిమజ్జనా కార్యక్రమం

**దెందులూరు, సెప్టెంబర్ 11 : (నవభూమి)** పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలో తొలిసారిగా వినాయక చవితి సందర్భంగా అతిపెద్ద 13 అడుగుల వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి కొండలరావు పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై ప్రవాస ఆంధ్రులు మేక వినయ్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో వినాయక చవితి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రవిచిత్ర వ్యాసాధారణలతో మేల తాళాలతో భారీ ఊరేగింపుగా వందలాదిమంది మహిళలు యువత వినాయక స్వామి వారి ఊరేగింపులో పాల్గొని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొండలరావు పాలెం గ్రామానికి చెందిన పెద్దలు పాలడుగు నరసింహారావు పెదబాబు గ్రామస్తులు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలోకి వెళ్లి తన గ్రామానికి తన పుట్టిన జన్మభూమికి మంచి చేయాలని ఉద్దేశంతో వరద బాధితులకు 10 లక్షల రూపాయలను సహాయం చేసి మంచి మనిషిగా వినయ్ బాబు అందరు హృదయాలలో ఉన్నాడన్నారు దీంతోపాటు గ్రామంలోని వినాయక చవితిని అంగరంగ వైభవంగా చేరవేర్చడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రవాసంధ్రుడు మేక వినయ్ బాబును గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కొండలరావుపాలెం వినాయక ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా గాలాయి గూడెం విఘ్నేశ్వర స్వామి 13వ వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు, సెప్టెంబర్ 11:( నవభూమి)** మండలంలోని గాలాయగూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు గాలాయిగూడెం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో, బ్యాండు సన్నాయిలతో, చిత్ర, విచిత్ర వ్యాసాధారణలతో గ్రామస్తులు, ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలాయిగూడెం వినాయక గ్రామ ఉత్సవ కమిటీ మరియు తోట అశోక్, పసుపులేటి సత్యనారాయణ మరియు ఆలయ కమిటీ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు .ఈ సందర్భంగా స్వామి వారికి మహిళలు హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గాలాయిగూడెం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం

### వరద బాధితులకు అండగా నిలుద్దాం



**కౌతాళం, సెప్టెంబర్11(నవభూమి న్యూస్):** విజయవాడ వరద బాధితులను అండగా నిలుద్దామని టీడీపీ జిల్లా రైతు కార్యదర్శి వెంకటపతి రాజు, మాజీ ఎంపిటిసి చౌదరి బసవరాజు పిలుపునిచ్చారు. కౌతాళంలో బుధవారం రెండవ రోజు విరాళాలు సేకరించారు. టీడీపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల విజయవాడ వరదల తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను కాపాడడానికి మానవతా దృక్పథంతో అందరూ సాయం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం నిరంతరం శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజనందు,రామంజి , నరసప్ప, గిరి, గొట్టయ్య , షేకు పాల్గొన్నారు.

## 300 వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాల పంపిణీ

**దాములూరు (ఇబ్రహీంపట్నం), సెప్టెంబర్ 11** మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపీ మేడ్ సారథ్యంలో మండల పరిధిలోని దాములూరులో 300 వరద బాధిత కుటుంబాలకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పది కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల కృష్ణా నదికి వచ్చిన వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్న వారికి చేయూత నందించేందుకు దాతలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో మేడ్ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ చిరివెళ్ల కృపావతి తదితరులు పాల్గొన్నారు.



# కోసిగిలో వైభవంగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర



**కోసిగి. సెప్టెంబర్11 (నవభూమి )** వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రమైన కోసిగి తోపాటు, మండల పరిధిలోని పలు గ్రామాలలో కొలువుదీరిన గణనాదులు 5 వ రోజైన బుదవారం నాడు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.కోసిగిలో జరిగిన నిమజ్జనం వేడుకల శోభ యాత్ర ఎంతో కన్నుల పండుగగా జరిగింది..ముందుగా ఆయా వినాయక మిత్రమండలి ల ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లడ్డు వేలం పాడడానికి భక్తులు పోటీ పడ్డారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రక్టర్లలో ఉరేగింపుగా నిమజ్జనం కార్యక్రమం కు తీసుకెళ్లడం జరిగింది.కోసిగిలో గీతమందిరం ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంకు ప్రత్యేకత సంతరించుకుంది. మహారాష్ట్ర నుండి తెప్పించిన డ్రమ్స్ తో గణేష్ ను భారీ ఊరేగింపు చేసి నిమజ్జనానికి తీసుకెళ్లారు.మహారాష్ట్ర డ్రమ్స్ కళాకారుల డ్రమ్స్ మ్యూజిక్ వినడానికి జనం తండోపతండాలుగా తరలివచ్చి తిలకించడం జరిగింది.ఒకరిపై ఒకరు రంగులు.చల్లుకుంటూ, నృత్యాలు వేసుకుంటూ ఆనందోత్సావాల మధ్య ఊరేగింపు జరిగింది.కొంతమంది తుంగభద్ర నదిలో నిమజ్జనం చేయగా మరికొంతమంది పులికనుమ ప్రాజెక్ట్ లోను , దుద్ది గురురాఘవేంద్ర చేరువులోనూ నిమజ్జనం గావించారు.నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్ర మోహన్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# పంట నమోదు పక్రియను పరిశీలించిన.. ఏవో వెంకటకృష్ణ

**అద్దంకి, సెప్టెంబర్ 11 ( నవభూమి)** కుంకుపాడు లో బుధవారం పలువురు రైతుల పంట పొలాల వద్ద పంట నమోదు ప్రక్రియను ఏవో వెంకటకృష్ణ పరిశీలించారు. ఈనెల 15వ తేదీ లోపు పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వెంకటకృష్ణ వ్యవసాయ సిబ్బందికి సూచించారు. పంట నమోదు చేయించుకున్న వారికి మాత్రమే ఆయన పేర్కొన్నారు. గిట్టుబాటు ధర, పంటల బీమా, సున్నా వడ్డీ వంటి పథకాలు పంట నమోదు తోనే సాధ్యమని వెంకటకృష్ణ తెలియజేశారు. కావున రైతులందరూ గమనించాలని కోరారు.



# సముద్రం వద్ద బందోబస్తును పర్యవేక్షించిన ఎస్సై వెంకటేశ్వర్లు



**వేటపాలెం, సెప్టెంబరు 11 (నవభూమి)** వేటపాలెం మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్ వద్ద వినాయక నిమజ్జనాలు సందర్భంగా బుధవారం అవుట్ పోస్ట్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు బీచ్ వద్ద బందోబస్తు ను పర్యవేక్షించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు చేశారు. ఒడ్డునే వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఎస్సై వెంకటేశ్వర్లు తెలియజేశారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు.

# రాతి ముఖ మండపం నిర్మాణానికి విరాళం



**సింగరకొండ, సెప్టెంబరు 11 (నవభూమి)** సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండపం నిర్మాణానికి బుధవారం మద్దిపాడు మండలం కొలచనకోట గ్రామానికి చెందిన ప్రసాద్, నిర్మల లు 2,25,116 రూపాయలు ఆలయ ఈవో సుభద్ర కు విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని సుభద్ర కొనియాడారు. విరాళం అందించిన ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచకర్ల రమేష్ బాబు దృష్టికి మాడుగుల సమస్యలు

**మాడుగుల సెప్టెంబర్ 11 నవభూమి** మాడుగుల నియోజక వర్గం పలు సమస్యలు గురించి పెందుర్తి నియోజక వర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి మాడుగుల పంచాయితీ జనసైనికులు మంగళవారం తెలియజేసారు.మాడుగుల మండలంలో పలు సమస్యలు గురించి , ఎన్నికల తర్వాత పార్టీ పట్ల పని తీరు గురించి మొన్న జరిగిన స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు గురించి తెలియ జేసారు.అలాగే సెప్టెంబర్ 2 న జరిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గురించి తెలియజేసారు.ఇలా చాలా రకాల సమస్యల గురించి తెలియజేసారు.వాటన్నిటి పైన ఆయన వద్దకు తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాడుగుల జనసైనికులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి :అద్దంకి రూరల్ సీఐ




**అద్దంకి, సెప్టెంబరు 11 (నవభూమి)** అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ మల్లికార్జునరావు బుధవారం తెలియజేశారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పంచుకోవద్దని సీఐ మల్లికార్జున రావు సూచించారు. తెలియని లోన్ యాప్ లపై లింకులపై క్లిక్ చేయటం వలన బ్యాంకు ఖాతాల్లో నగదు స్వాహా అవుతున్నాయని సీఐ పేర్కొన్నారు.

# నేడు నూతన బస్సులను ప్రారంభించనున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, సెప్టెంబర్ 11 ( నవభూమి)** అద్దంకిలోని ఆర్టీసీ బస్టాండ్ నందు గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం లో అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొంటారని కార్యాలయ వ్యక్తిగత సిబ్బంది బుధవారం తెలియజేశారు. ఉదయం 9:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.కావున నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

# నీట మునిగిన మసీదులు సంరక్షణకు చర్యలు

### టిడిపి మైనార్టీ నాయకులు

**విజయవాడ, సెప్టెంబర్ 11 ( నవభూమి )** విజయవాడలో భారీ వర్షాలకు దెబ్బతిన్న సింగ్ నగర్, బాంబే కాలనీలలో మంగళవారం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ముస్లిం మైనార్టీ నాయకులు పర్యటించారు. నీటిలో పూర్తిగా మునిగిన బహర్, మహమూద్ మరియు మరికొన్ని మసీదులను సందర్శించి ఫైర్ ఇంజన్ సహాయంతో వీటిని తొలగించి శుభ్రం చేశారు. మసీదు నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్వజీర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మౌసీన్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శులు మహమ్మద్ జలీల్, బాజీ మాస్టారు, మహమ్మద్ నూర్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఇర్షాద్, సయ్యద్ ఉమర్ వలి పాల్గొన్నారు.





## గ్రోవెల్ ఫీడ్స్ ఆహార వాహనాన్ని ప్రారంభించిన తులసి బాబు



**గుడివాడ పట్టణం సెప్టెంబర్11:** గ్రోవెల్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు వరద బాధితుల సహాయార్థం ఉదయం సాయంత్రం కలిపి 6000 మందికి ఆహార ప్యాకెట్లు పంపిణీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు వరదల వల్ల నీటి ముంపుకి గురైన గ్రామాలకు గ్రోవెల్ ఫీడ్స్ సంస్థ ఆహార ఏర్పాట్లు చేశారు...గ్రోవెల్ ఫీడ్స్ తెచ్చిన ఆహార ప్యాకెట్లు కామేపల్లి తులసి బాబు పరీక్షించి వాహనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మీడియా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు తమ వంతుగా సహాయం చేస్తున్న గ్రోవెల్ ఫీడ్స్ కంపెనీ డైరెక్టర్ పొట్లూరి శ్రీనివాస్ నరేంద్ర, చింతపల్లి సుధీర్ మరియు మేనేజ్మెంట్ ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, తులసి బాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో లింగం ప్రసాద్,దింట్యాల రాంబాబు వాసే మురళి,మజ్జడా నాగరాజు మాస్టారు, పలువురు నాయకులు మరియు గ్రోవెల్ ఫీడ్స్ కంపెనీ సీ.యఫ్.ఓ రంగాచార్యులు, మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ అహిర్రావు, ఉదయ్ శంకర్, కంపెనీ జీయమ్ రామకృష్ణ, హెచ్ ఆర్ చౌదరి మరియు గ్రోవెల్ ఫీడ్స్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టైలర్ కుటుంబానికి విక్కుర్తి ఆర్థిక సాయం



**అవనిగడ్డ సెప్టెంబర్11:** కొద్ది రోజుల క్రితం మృతి చెందిన టైలర్ కాశీ గుణశేఖర్ కుటుంబానికి పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు.. కాశీ గుణశేఖర్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ పరిస్థితిని అవనిగడ్డ టైలర్ల సంఘం విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకు రాగా డిగ్రీ చదువుతున్న కాశీ గుణశేఖర్ కుమార్తె చదువు కోసం రూ.10000 సాయం అందచేసారు.. ఈ కార్యక్రమంలో విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ ప్రతినిధి విక్కుర్తి రాంబాబు, పున్నయ్య చౌదరి, పులిగడ్డ చంద్ర, బస్వారావూ, నాంచారయ్య, బర్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదానం

**చింతూరు నవభూమి న్యూస్** వరద బాధితులకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భోజనాలను వండించి శబరి ఒడ్డు నిర్వాసితులకు మరియు జాతీయ రహదారి 30 పై గత మూడు రోజులుగా నిలిచిపోయిన లారీ కార్మికులకు అందజేశారు. ఒకవైపు వరదలు, మరోవైపు వర్షాలతో ఇబ్బందులకు గురవుతున్న నిర్వాసితులకు సమయానికి ఆహారం అందే అవకాశం లేనందున జమాల్ ఖాన్ తన సిబ్బందితో భోజనాలను వండించి స్వయంగా తన చేతుల మీదుగా నిర్వాసితులకు అందజేశారు. గత రాత్రి కూడా శబరి రోడ్డు ప్రజలకు ఏపీఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో కూడా తన ట్రాక్టర్ల ద్వారా సిబ్బందిని తీసుకొని భోజనాలను సకాలంలో అందజేశారు.




### చరిత్ర చూడని వరద వచ్చిన బాధితులకు అండగా నిలిచిన

# ప్రతి ఒక్కరికి వందనాలు

- వరద పంపు గ్రామాల్లోనీ ప్రజలకు ప్రభుత్వ నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము
- మండలంలోని పునరావాస కేంద్రాల పరిశీలన

**నందివాడ సెప్టెంబర్11:** విపత్కర పరిస్థితుల్లో చరిత్ర చూడని విధంగా వచ్చిన వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి తోడుగా చేయూతనందించిన దాతలు..... స్వచ్ఛంద సంస్థలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతులెత్తి ధన్యవాదాలు తెలియజేశారు. నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తమిరిశ గ్రామంలో నిత్యవసర సరుకుల కిట్లను ప్రజలకు అందజేశారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము......కేంద్రంలో అందిస్తున్న వసతులను పరిశీలించి, ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రకృతి కోపానికి నష్టపోయిన ప్రజలకు కూటమి నేతలు అందిస్తున్న సేవలు నిరూపమానమని కొనియాడారు. ప్రజలకు మేమున్నామంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించిన భరోసాకు అనుగుణంగా కూటమి నేతలు ప్రజలకు చేయూతను అందించేలా చేసిన సేవలు ఎనలేనివన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేలా ప్రభుత్వం నుండి మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నేతలు కొల్లి పెద్దబాబు,పిల్లా సాల్మన్ రాజు, ఆర్.ఐ గణేష్, సివిల్ సప్లై డిటి వెంకటేశ్వరరావు, వీఆర్వో రవి, టిడిపి నేతలు చాట్రగడ్డ రవి,తోట నాగరాజు,దారం కరుణాకర్, తోట శీను, సత్తిబాబు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



















# వరదలు భారీ వర్షాలకు నేల కూలిన ఇళ్ల నిర్మాణానికి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ భరోసా





**చింతూరు నవభూమి న్యూస్** భారీ వర్షాలు, వరదలకు నేలకోరిగిన మండలంలోని చట్టి గ్రామంలో ని తుర్రం సీతమ్మ, మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇళ్లను బుధవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్ ఖాన్ సందర్శించినారు. తుర్రం సీతమ్మ ఇల్లు భారీ వర్షానికి పూర్తిగా కూలిపోయింది. ఇంటి నిర్మాణానికి గాను సిమెంట్ రేకులు, ఇనుప పైపులను అందజేస్తామని జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో గుడ్ల కనకా రెడ్డి ఇంటిని కూడా పరిశీలించి ఇంటి పైకప్పు రేకులు విరిగిపోయిన కారణంగా ఇల్లు ప్రాక్షకంగా దెబ్బతిన్నదని వాటికి కూడా సిమెంట్ రేకులను పైపులను అందజేసి నిర్మాణానికి కావలసిన సహాయం అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్ల మరమ్మతులు చేయించిన ఏడుకొండలు ప్రశంసించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు

**గుడివాడ పట్టణం సెప్టెంబర్11:–** గుడివాడ పెద్ద ఎరుకపాడులో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పార్క్ రోడ్డును స్థానిక నాయకులను పూసడపు ఏడుకొండలు సొంత నిధులతో మరమ్మత్తులు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి రావి వెంకటేశ్వరరావు మరమ్మతులు చేస్తున్న రోడ్డును పరిశీలించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో గుడివాడ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుడివాడ ఇంచార్జ్ బురగడ్డ శ్రీకాంత్ దారపురెడ్డి మనీశ్వరరావు, దారపురెడ్డి శేషు,దారపురెడ్డి శేష గిరి, రాజనాల సురేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి



**ఎటపాక నవభూమి న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామ పంచాయితీ పరిధిలోని గొందిరాజుపేట గ్రామానికి చెందిన కౌలూరి సూరిబాబు వయసు 41 సంవత్సరములు బుధవారం మధ్యాహ్నం తన పశువులు కాస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి తోటపల్లి వాగు ప్రవాహంలో పడి మృత్యువాత పడ్డాడు. తోటి పశువుల కాపరులు, గ్రామస్తులు గమనించి మృతదేహాన్ని వెలికి తీశారు.ఈ సంఘటన తెలుసుకున్న స్థానిక సచివాలయ మహిళా పోలీస్ పెనుబల్లి కృష్ణవేణి , వీఆర్వో కొమరం వీరమ్మ , వీఆర్ఏ మొరంపల్లి వెంకటేశ్వర్లు మృతుడు ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించారు.కాగా మృతుడికి భార్య నాగమణి తో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు, పెద్దబ్బాయి పుట్టకతోనే మూగవాడిగా జన్మించాడు.ఇంటికి పెద్ద దిక్కు ఐన భర్తను కోల్పోవడంతో కుటుంబం తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయింది.

# వరద బాధితులకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆధ్వర్యంలో భోజనాలు, కూరగాయలు, నిత్యవసర వస్తువుల పంపిణీ

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 11 :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామం బుడమేరు వరదల వల్ల జలదిగ్బంధంలోకి వెళ్ళింది. నివాస గృహాలు, పంట పొలాలు నీట మునిగాయి. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు అధికారులు గ్రామపంచాయతీ ఆఫీసులో 200 మంది వరద బాధితుల శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలోని వారందరికీ కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో ఉదయం అల్పాహారం, సమితి ఉపాధ్యక్షులు ఈడ్పుగంటి రవి కిరణ్ సహకారంతో మధ్యాహ్నం భోజనం, కామినేని తేజ కృష్ణ కుమార్, రవి కృష్ణ కుమార్ సహకారంతో సాయంత్రం టీ స్నాక్స్, ఏర్పాటు చేయడం జరిగింది. తుమ్మల శ్రీనివాసరావు, తుమ్మల సునీత సహకారంతో ఏడు రకాల కూరగాయలు (ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, దోసకాయలు, వంకాయలు, టమాట, కాకరకాయ, అరటికాయ), క్యాపిటల్ వాయిస్ తెలుగు దినపత్రిక అధినేత పంగులూరి బుచ్చిబాబు సహకారంతో నాలుగు రకాల నిత్యవసర వస్తువులు సేమ్యా, బొంబాయి రవ్వ, పంచదార, గోధుమపిండి అందజేయడం జరిగింది. లింగం శ్రీధర్, కాకొల్లు శేఖర్, ధోనే అశోక్, కాకులపాడు విఆర్ఓ ఝాన్సీ తదితరులు శిబిరంలో ఏర్పాటులను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ వరద బాధితులకు భోజనం నిత్యవసర వస్తువులు కూరగాయలకు పంపిణీకి ఆర్థిక సహాయం చేసిన దాతలకు, కూరగాయలు, నిత్యవసర పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లిపర అచ్చయ్య కుటుంబ సభ్యులకు, కాట్రగడ్డ కృష్ణకుమారి, కొల్లిపర నాగేశ్వరమ్మ, కొల్లిపర బుజ్జి, కొమ్మినేని విజయలక్ష్మి, నర్రా సీతారత్నం, బోయపాటి ఉదయ, వీరమాచినేని కృష్ణకుమారి, పరుచూరి రాజేశ్వరి, దొడ్డపనేని సుశీల, సజ్జ రంగ వర్ధన, పొట్లూరి రాంబాబు, లింగం శ్రీధర్, నల్లిబోయిన శ్రీనివాసరావు, శ్రీ ధోనె అశోక్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాకొల్లు అన్నామణి,సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్, సహాయ కార్యదర్శి పొట్లూరి సత్య ఫణీంద్ర కుమార్, మమతల పందిరి సేవా సమితి అధ్యక్షులు లంక రమేష్, కొల్లిపర శ్రీనివాస్, కొమ్మినేని శివ తదితరులు పాల్గొన్నారు.





# బాపులపాడు మండలం వరద బాధితులకు యూటీఎఫ్ ఉపాధ్యాయుల సహాయం



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 11 :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) బుధవారం బాపులపాడు మండలంలో వరద బాధితులకు సహాయం అందిస్తూ, ఆరుగొలను మూడవ వార్డు పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో భోజన ఏర్పాట్లు చేసింది. యూటీఎఫ్ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చి, అందరూ కలిసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సేకరించిన నిధులతో, పునరావాస కేంద్రంలో ఉన్న వందమంది వరద బాధితులకు ఒక పూట భోజనం అందజేశారు. ఉపాధ్యాయుల తరపున ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి ఆదర్శంగా నిలిచింది. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షురాలు జగతి మాట్లాడుతూ, “కష్టకాలంలో సహాయం చేయడమే నిజమైన విద్య యొక్క లక్ష్యం. మా సభ్యులు చూపిన దయా భావం మాకు గర్వకారణం. ఈ సేవా కార్యక్రమం ద్వారా మా విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత గురించి స్పష్టమైన సందేశం ఇచ్చాం” అని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి వెలమర్తి రవి తన సందేశంలో, “ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు కేవలం విద్యాబోధకుడే కాకుండా సమాజ సేవకుడు కూడా కావాలి. ఈ సేవా కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు సమాజం పట్ల తమ కర్తవ్యాన్ని గుర్తించి ముందుకు రావడం చాలా గొప్ప విషయం” అని అన్నారు. ప్రధాన కార్యదర్శి ధోనె శ్రీహరిరావు మాట్లాడుతూ, “విద్య ఒక మంచి మార్గదర్శక శక్తి. వరద బాధితులకు చేసిన ఈ చిన్న సహాయం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కి సమాజం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెలమర్తి రవి, అధ్యక్షురాలు పి జగతి, ప్రధాన కార్యదర్శి ధోనె శ్రీహరిరావు, బండపల్లి నాగరాజు, దారపురెడ్డి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.



